ANN తెలుగు

# మహా పత్రిక

19-02-2026 వరంగల్






02

# థ్రాంబెక్టమీతో స్ట్రోక్‌కు చెక్

## డాక్టర్ గజ్జెల అభిలాష్ న్యూరో సర్జన్

ఇటీవల కాలంలో వయసు రిత్యా అలాగే మద్యపానం, ధూమపానం వృత్తి ఉద్యోగ రీత్యా మన శరీరాన్ని కదిలించే మెదడు పై చాలా ఒత్తిడి కలుగుతోందని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ గజ్జెల అభిలాష్ (ఎం.సి. హెచ్) అన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014 వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది.



# ఆలయాల జోలికొస్తే అగ్నిగుండమే

06

## త్రిశక్తి పీఠం కూల్చేందుకు రాజకీయ కుట్రలు

- హిందూ సంఘాల ఆధ్వర్యంలో రోడ్డు పై నిరసనలు
- ఎంజీఎం రోడ్ లో తీవ్ర ఉద్రిక్తత.. బిజెపి నేతల అరెస్టు విడుదల

వరంగల్ నగరం ఎంజీఎం రోడ్డులోని మహంకాళి మహాలక్ష్మి త్రిశక్తి పీఠం ఆలయ ప్రహరి గోడలను కూల్చేందుకు అధికారులు ఉదయాన్నే వస్తున్నారనే ప్రచారం ప్రచారం మాధ్యమాలలో జోరుగా సాగింది. దీంతో హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్, భక్తులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి శక్తి పీఠం పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. మహంకాళి త్రిశక్తి పీఠం నుంచి ఇటుక నైన కదిలిస్తే నగరం అగ్నిగుండంలా మారుతుందంటూ హెచ్చరించారు.



## వైద్య ఆరోగ్యశాఖలో సమయపాలన తప్పనిసరి

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

05

## తొర్రూరు ప్రజలకు అండగా నిలుస్తాం

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టణ ప్రజానీకం అండగా నిలిచారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు చేజిక్కించుకున్న సందర్భంగా పట్టణంలోని పాలకేంద్రం నుండి హరిపిరాల రోడ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.



05



## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

03

ఫిబ్రవరి 25 వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ వార్షిక పరీక్షలను అన్ని విభాగాల వారీగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు.

# థ్రాంబెక్టమీతో స్ట్రోక్‌కు చెక్

**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల కాలంలో వయసు రిత్యా అలాగే మద్యపానం, ధూమపానం వృత్తి ఉద్యోగ రీత్యా మన శరీరాన్ని కదిలించే మెదడు పై చాలా ఒత్తిడి కలుగుతోందని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ గజ్జెల అభిలాష్ (ఎం.సి. హెచ్) అన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014 వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. నేటి కాలంలో అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా లేదా లోకల్ అనెస్తీషియా తో స్ట్రోక్ వచ్చిన 6 గంటల్లో లేదా 24 గంటల ల్లోగా క్రాంటెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదదులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు... గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు, పక్షవాతానికి మాత్రం సిటీ అజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ ఐ అంజియోగ్రామ్, ఎంఆర్ ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు. శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉందాలంటే కణ కణానికి నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్ అంటేశా% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇది రెండో రకం హెమరేజిక్ స్ట్రార్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్, ఎందుకు వస్తుంది?: పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు, మధుమేహం కూడా కారణమువుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్ఫైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక పుడ్కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి, కార్పొరేట్ ద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి. పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళు



తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు, దిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల??సల్ ఎనిమియా, మోయా–మోరీయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

**ఏం జరుగుతుంది?:** మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిటన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందోశాస్త్రి కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు. చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

## సమయం.. అత్యంత కీలకం!

నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికి ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర న్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని సెనెంద్రా అంటారు. దీన్ని రిస్క్ లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత

## థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్ కు చెక్

ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్లో చేరిస్తే అంత మంచిది. మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్లోనే సీటీ స్కాన్, డాక్టర్, వర్చు అందరూ ఉంటారు, రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి



యూనిట్లను హైదరాబాద్లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గది మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీడీ స్కాన్ను ఉండలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్ పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్ కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా! ఎలా గుర్తించాలి?: మాటలో తేడా రావడం, పత్తి, సరిగ్గా వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం. ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

## చికిత్సతో బాగవుతుందా?

పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 10 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరా లు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లే రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది. రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇది టిష్యూ ప్లాస్మోజెన్ యాక్టివేటర్ (టిసిఎ) లేదా టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్ ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. ఈ ఇంజెక్షన్ వల్ల రక్త సరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుం టుంది. దాంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీ కణాలకు ఆక్సిజన్ అంది. అవి మెరుగుపడ తాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోడపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కులర్ థెరపీ ద్వారా కేథటర్ పంపి, క్లాల్ తీసేస్తారు. ఇది 6 గంటల లోపు చేయాలని సూచించారు. ఫిజియోథెరపీ అవసరమే.. పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో (ఫ్రెంథెసింగ్ వ్యాయామాలు చేయిస్తారు. కండరాల్లో స్ట ఫెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు తిరిగి శక్తి పుంజుకుంటాయి. వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటే చికిత్స అక్కడికక్కడే వెంటనే ఇవ్వొచ్చు. అలా హైదరాబాద్ వరకూ వచ్చే టైం మిగులుతుంది. రోగి కోలుకునే అవకాశాలు పెరుగుతాయి. సర్జరీ అంటే ఏంటి? సాధారణంగా పక్షవాతం (స్ట్రోక్) వస్తే ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే, ఇద్దరికి సర్జరీ అవసరం అవుతుంది. అయితే, సర్దరే అనగానే ఇదేదో పెద్ద కోతపెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కేథటర్. గుండా స్టెంట్ రిట్రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగిస్తారు. దీన్ని థ్రాంశెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆప్టిక్ ఫైబర్ కేబులను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టెంట్ రిడ్రీవర్ను కేథటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టెంట్ రిట్రీవర్ గొడుగు బాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి లాగేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటికి లాగేస్తారు. రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్త ప్రసరణ సాఫీగా కొనసాగుతుంది. సర్జరీ, ఎప్పుడు?: రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట న్ను కరిగించాలంటే ఈ క్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్తోపాటు వర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటలు తీసుకువచ్చినా సర్జరీ తప్పనిసరి. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకు కూడా సర్జరీ అవసరం ఏర్పడుతుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళ్లు, అంతకు ముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం, ఇలాంటివాళ్లకు థ్రాంజెక్టమీ సర్జరీ చేస్తారు. సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటలు రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంజెక్టమీ మరో దారి చూపి స్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు. ఒకసారి చేసిన తర్వాత కూడా ఈ సర్జరీని ఎన్నిసార్లయినా చేయొచ్చు.. సర్జరీ తర్వాత పక్షవాత రోగుల్లో 5 నుంచి 20 శాతం మందిలో మెదడులో వాపు రావొచ్చు. వారిక్ ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు. పక్షవాతంతో ఇక భయం లేదు!: ఎంత చెట్టుకు అంత గాలి.. ఇది ఒకప్పటి సామెత. ఎన్ని చెడ్డ అలవాట్లుంటే అన్ని రోగాలు.. ఇది ఇప్పటి మాట. మారిన ఆహార పద్ధతులు, చిన్న వయసులోనే దుర్వ్యసనాల బారినపడటం.. వెరసి ఎప్పుడో 60 ఏండ్లు దాటాక. వచ్చే జబ్బులు ఇప్పుడు పాతికేండ్లకే వచ్చిపడుతున్నాయి. అలాంటి వ్యాధుల నరసన పోటీ పడుతున్న జబ్బుల్లో పక్షవాతం ఒకటి, చిన్నవయసులోనే పక్షవాతం బారినపడుతున్న వాళ్ల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, అంగవికలత్వానికి పక్షవాతం రెండో కారణంగా సూరింది. అలాగని పక్షవాతం బారినపడ్డామని కుంగిపోనవసరం లేదు. త్వరగా హాస్పిటల్లో వేరితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పట్లా జీవించే వీలుంది. పక్షవాతం లక్షణాలు, చికిత్సల గురించి అవగాహన పెంచుకుని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలని డాక్టర్ అభిలాష్ సూచించారు.



## కొమ్మాల గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాలగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఫిబ్రవరి 23 నుంచి మార్చి 9 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, , దేవాదాయ ధర్మాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు బ్రహ్మోత్సవాలకు హాజరు కావలసిందిగా ఆలయ అర్చకులు ఈవో అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు ఆలయ అర్చకులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసంలో కొండా దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి కి వేద ఆశీర్వచనం చేసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కొమ్మాలగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో ఘనంగా, నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





**మహా వరంగల్ బ్యూరో:** ఫిబ్రవరి 25వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ వార్షిక పరీక్షలను అన్ని విభాగాల వారీగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ త్వరలో నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలియజేసారు. ఇంటర్ బోర్డు ఆదేశాల 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సం. జనరల్ 5210, ఒకేషనల్ 793 మొత్తం 6003 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 5356, ఒకేషనల్ 807 మంది మొత్తం 6163 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది మరియు బందోబస్తుకు సైతం ఏర్పాట్లు చేయనైనది. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతుల తో పాటు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలియజేసారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తొర్రూరు ప్రజలకు అండగా నిలుస్తాం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు మహా:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టణ ప్రజానీకం అండగా నిలిచారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు చేజిక్కించుకున్న సందర్భంగా పట్టణంలోని పాలకేంద్రం నుండి హరిపిరాల రోడ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.నూతన మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్, వైస్ చైర్మన్ సోమ రజిని లకు పట్టణ ప్రజలు,పార్టీ నాయకుల నుంచి ఘన స్వాగతం లభించింది. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్ గా పదవులు పొందడం గర్వకారణం అని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు పదవులు వస్తాయని పగటి కలలు కన్నారని, ఆ కలలు నిజం కావని వారికి తెలియవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దేవుడు కూడా అండగా నిలిచాడని, దానివల్లే ధర్మ యుద్ధంలో తమ పార్టీ అభ్యర్థులు నిలిచారని తెలిపారు. పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో తొర్రూరు పట్టణ అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రాథమ్యాల ప్రకారం పురపాలిక అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ బాకీ కార్డులతో ప్రచారం చేసినా ఆ పార్టీ నేతలను ప్రజలు నమ్మలేద న్నారు.ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.ప్రతి పేదింటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామ న్నారు.ఇండ్లు మేమే ఇస్తాం... కమ్యూనిటీ హాళ్లు మేమే కట్టిస్తాం... అధికారంలో లేకున్నా ఉన్నామనే భ్రమలో బీ ఆర్ ఎస్ నేతలు మాట్లాడారని, వారికి తోరూరు ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పారన్నారు. ప్రభుత్వం మాది... పనులు చేసేది మేము తప్ప ప్రతిపక్షాలు కాదని ప్రజలు నిరూపించారన్నారు.తొర్రూరును రాష్ట్రమంత్రి పొంగులేటి దత్తత తీసుకున్నారని, ఇచ్చిన హామీ మేరకు ఫైర్ స్టేషన్,సబ్ రిజిస్టర్ కార్యాలయాలు మంజూరు చేస్తామన్నారు.పట్టణంలోని అన్ని పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు.

# పశ్చిమ రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయిని... సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి



**హన్మకొండ మహా:** తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, నూతన రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను నివేదిక రూపంలో మంత్రికి సమర్పించారు. నియోజకవర్గంలో పలు కాలనీలు ప్రధాన మార్గాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించి, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి , తో పాటు రోడ్లు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు 30% వేతనాలు పెంపు

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ చేనేత కార్మికుల సహకార సంఘాము(టెస్కో) కి వస్త్రోత్పత్తు లను సరఫరా చేసే సహకార సంఘాల్లో పనిచేసే కార్మికుల వేతనాలను 30 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని టెస్కో ఎండీని ఆదేశించింది. చేనేత కార్మికుల వేత పెంచాలని చేనేత సొసైటీలు, కార్మికసంఘాలు కోరుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో అధ్యయనం చేయించింది. ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు అతి తక్కువగా ఉన్నాయని వారు ప్రభుత్వానికి నివేదించారు. వాటిని 30 శాతం పెంచాలని ప్రతిపాదించారు. దీనికి అనుగుణంగా చేనేత, జౌళిశాఖ నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకూ కార్మికులకు రూ.6 వేల నుంచి రూ.7 వేల వేతనం వస్తుండగా.... ఇకపై రూ.7.800 నుంచి రూ.9,100 వరకు రానుంది. పెంపుదలతో 30 వేల మంది కార్మికులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంది. వేతనాల పెంపుదలకు అనుగుణంగా చేనేత ఉత్పత్తుల ధరలు పెంచుకోవడానికి టెస్కోకు వీలు కల్పిస్తున్నట్లు ఉత్త ర్వుల్లో తెలిపింది. వేతనాల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి



విక్రమార్క, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు చిప్ప వెంకటేశ్వర్లు నేత చేనేత కార్మికుల పక్షాన కృత జ్ఞతలు తెలిపారు.



# వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ మహా:** రాబోయే పదో తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని, అదేవిధంగా20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్, త్రాగునీరు,తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించ బడవని అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పై సమీక్ష సమావేశం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ కలెక్టరేట్‌లో బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలసి సంబంధిత తహసీల్దార్లు, బీఎల్వోలు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తంగా ఇప్పటివరకు శాతం పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. పురోగతిని వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో బూత్ లెవల్ ఏజెంట్స్ నియమించి బి ఎల్ ఓ లకు సహకరించాలని సూచించారు. మూడు నియోజకవర్గాల తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీఎల్వోలు మరియు సూపర్వైజర్లను ప్రోత్సహిస్తూ రోజుకు కనీసం 50 మంది చొప్పున మ్యాపింగ్ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని వారం రోజుల్లో పూర్తి చేయడానికి నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని రోజువారీగా ఆన్లైన్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సంబంధిత మండలాల తహసిల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవోలు, ఎలక్షన్ డీటీ రంజిత్ పాల్గొన్నారు.

# హాకీ క్రీడలో వరంగల్ కమిషనరేట్‌కు రజత పతకం

**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాద్ లో నిర్వహించిన నాల్గవ తెలంగాణ స్టేట్ మీట్‌లో హాకీ క్రీడలో పాల్గొన్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ జట్టు విశిష్ట ప్రదర్శన కనబరిచి రెండవ స్థానంలో నిలిచి (రజత పతకం) సాధించింది. ఈ సందర్భంగా ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఏ షకూర్ నేతృత్వంలో జట్టు క్రీడాస్ఫూర్తితో, సమన్వయంతో ఆడుతూ ఫైనల్ వరకు చేరి రన్నరప్‌గా నిలిచింది. ఈ పోటీలలో మొదటి స్థానం (స్వర్ణ పతకం) హైదరాబాద్ జట్టు కైవసం చేసుకుంది. ఈ విజయం వరంగల్ కమిషనరేట్ పోలీసుల క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని అలాగే జట్టు సమిష్టి కృషి భావాన్ని ప్రతిబింబిస్తుంది.



# ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనిగరం ప్రధాన రహదారి పై రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో మెదడు బయటకు ఛిల్లి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు శనిగరానికి చెందిన కుమారస్వామిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# బఫర్ గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నాణ్యమైన బియ్యం సక్రమంగా సరఫరా చేయాలి



**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి కమలాపూర్ లోని బఫర్ గోదాం ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్స్ కి వెళ్లే రైస్ లో అక్కడక్కడ బ్రోకెన్ రైస్ వస్తున్నాయని, వీటిపై కంప్లైంట్ వస్తున్నాయని ఇలాంటి కంప్లైంట్ మళ్ళీ రాకుండా చూసుకోవాలని అన్నారు. గోదాం నిర్వహణ,ఉద్యోగుల పని తీరు గురించి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఎలాంటి కంప్లైంట్స్ రాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజా పంపిణీ విధానం, అంగన్ వాడి కేంద్రాలకు, హాస్టళ్లకు సరఫరా అయ్యే బియ్యం కాబట్టి సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అలసత్వం వహించ కూడదని ఏమైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వాజిద్ అలీ , సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, తహసీల్దార్ సురేష్ కుమార్, సివిల్ సప్లై డీటీ వేణుగోపాల్ , సదానందం పాల్గొన్నారు.

# కొమ్మాల గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాలగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఫిబ్రవరి 23 నుంచి మార్చి 9 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, , దేవాదాయ ధర్మాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు బ్రహ్మోత్సవాలకు హాజరు కావలసిందిగా ఆలయ అర్చకులు ఈవో అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు ఆలయ అర్చకులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసంలో కొండా దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి కి వేద ఆశీర్వచనం చేసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కొమ్మాలగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో ఘనంగా, నిర్వహించాలని ఆకాంక్షించారు.





# సమయపాలన తప్పనిసరి

## ఆరోగ్య కార్యక్రమాలు పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా:** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది బయోమెట్రిక్ విధానం ద్వారా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ, మాతా– శిశు సంరక్షణ, రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం, కిశోర ఆరోగ్య కార్యక్రమం తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనధికారిక సిజేరియన్ ఆపరేషన్లు, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వైద్య రంగంలో పారదర్శకత, నాణ్యత, ప్రజలకు సులభ ప్రాప్తి లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు.

అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ, విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా. ప్రకాష్, డా. కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డా. ఇగ్భత్ అహ్మద్, డా. సరిత, డా. ప్రసన్నలక్ష్మి, డా. రవీందర్ పాల్గొన్నారు.






# ఆలయాల జోలికొస్తే అగ్నిగుండమే

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం ఎంజీఎం రోడ్డులోని మహంకాళి మహాలక్ష్మి త్రిశక్తి పీఠం ఆలయ ప్రహరి గోడలను కూల్చేందుకు అధికారులు ఉదయాన్నే వస్తున్నారనే ప్రచారం ప్రచారం మాధ్యమాలలో జోరుగా సాగింది. దీంతో హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్, భక్తులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి శక్తి పీఠం పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. మహంకాళి త్రిశక్తి పీఠం నుంచి ఇటుక నైన కదిలిస్తే నగరం అగ్నిగుండంలా మారుతుందంటూ హెచ్చరించారు. గతంలోనూ కొందరు స్థానిక రాజకీయ నాయకుల తో కలిసి స్థానిక బడా వ్యాపారితో కలిసి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నగరంలో వివిధ మతస్తులకు చెందిన ఎన్నో కట్టడాలు ప్రధాన రహదారులకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు నిలయంగా మారినా పట్టించుకోని బల్దియా అధికారులు తిశక్తి పీఠం ప్రహరి కూల్చేందుకు మాత్రం మంది మార్బలంతో వస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుని పై రాజకీయాలు చేయడం మానుకోవాలంటూ హితవు పలికారు. ఇటీవలే పైడిపల్లి లోని ఓ హిందూ దేవాలయాన్ని కూల్చిన బల్దియా అధికారులు అది మరవక ముందే నగరంలోని అతి ప్రాచీనమైన మరో దేవాలయం ప్రహరీని తొలగించేందుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. బల్దియా అధికారులకు హిందూ దేవాలయాలే కనిపిస్తున్నాయా అంటూ ధ్వజమెత్తారు.







## కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవాలయాలపై కుట్ర
## బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయాలను కూల్చేందుకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలు సమాధి కడతారని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ మండిపడ్డారు. దేవాదాయ శాఖ మంత్రి ఇలాకా లోనే దేవాలయాలకు రక్షణ లేదా అంటూ ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయాల కూల్చివేతలు పెరగడం ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ అధికారులు కూడా వ్యవహరిస్తున్న తీరు శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని మైనార్టీ ఓట్ల కోసం మెజారిటీ ప్రజలైన హిందువుల మనోభావాలతో కాంగ్రెస్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పైడిపల్లి మైసమ్మ గుడి నాడు శ్రీ త్రిశక్తి పీఠం మహంకాళి గుడి కూల్చివేతకు సిద్ధపడటం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా ఆలయం చుట్టూ విచ్చలవిడిగా మద్యం షాపులు వెలుస్తున్నా అవేవీ పట్టించుకోకుండా కేవలం ముడుపుల కోసమే ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. రోడ్డు పై బైఠాయించి నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులను కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికత్తు పై విడుదల చేశారు.



## దేవునితో రాజకీయాలు చేయవద్దు
## ఆలయ ఫౌండర్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ వరంగల్ తూర్పు లో దాదాపు నాలుగు ఆలయాల అభివృద్ధికి తాను కృషి చేశానని త్రిశక్తి పీఠం ఆలయ ఫౌండర్, ఎమ్మెల్సీ బస్వరాజు అన్నారు. గతం లోనూ ప్రస్తుతం రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరం హిందూ దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. దేవునితో రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. నేనెప్పుడూ దేవాలయాలు అభివృద్ధి చేశానని వాటి పై తన పేరు ఉండాలని ఎక్కడ చెప్పకోలేదని పూర్వం కాకతీయులు నిర్మించిన దేవాలయాలు కొన్ని ఏళ్ల క్రితం గా ఉన్న దేవాలయాలను కాపాడుకోవాలన్నదే నా సంకల్పమని తెలిపారు.

## నేడే రాజాసింగ్ రాక..

వరంగల్ నగరం గోపాలస్వామి గుడి సమీపంలోని శ్రీ మహంకాళి త్రిశక్తి పీఠానికి చెందిన ప్రహరిని కూల్చేందుకు అధికారులు సిద్ధపడడాన్ని హిందువులు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. బుధవారం ఎంజీఎం ప్రధాన రహదారి పై బైఠాయించి జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తోపాటు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కార్పొరేటర్లు బస్వరాజు శిరీష శ్రీమాన్, గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు కొరవి పరమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ , కరాటే ప్రభాకర్, పద్మశాలి జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, వివిధ సంఘాల ప్రతినిధులు, గురువారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మహంకాళి శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించనున్నారు.